

రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి రమేష్, నాయకులు ఆకుల రాజు, పోతుల మల్లేష్ తదితరులు
● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి





ప్రముఖ సినీనటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతున్న టీడీపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ చౌదరి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్‌రావు ● బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ ఎలిగల మహేష్‌యాదవ్
● బేగంపేట, ఆంధ్రజ్యోతి





మధురానగర్ కాలనీలోని కార్పొరేటర్ కార్యాలయంలో దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య, బీఆర్ఎస్ నాయకులు
● వెంగళరావునగర్, ఆంధ్రజ్యోతి



టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన బండి రమేష్‌ను అభినందిస్తున్న బేగంపేట కాంగ్రెస్ నాయకులు విశాల్ సుధాం, రమేష్ తదితరులు
● బేగంపేట, ఆంధ్రజ్యోతి



సోమాజిగూడలోని బి.ఎస్.మక్తాలో మొక్కలు నాటుతున్న బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సూర్యవినాయక్, వేణు, గోపీ తదితరులు
● బేగంపేట, ఆంధ్రజ్యోతి



ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేస్తున్న ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్ తదితరులు
● ఖైరతాబాద్, ఆంధ్రజ్యోతి



లైట్‌హౌస్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాల విస్తరణపై లైట్‌హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ చైర్మన్ డా.గణేశ్ నటరాజన్, తెలంగాణ రాష్ట్ర అధిపతి ఆకుల శ్రీనివాస్ మంగళవారం ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధానకార్యాలయంలో కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిశారు. నిరుపేద యువతకు జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి లైట్‌హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ సహకారాన్ని బలోపేతం చేయడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తున్న శాస్త్రి సేవా నికేతన్ ప్రతినిధులు

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

యూసుఫ్‌గూడ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వారంతా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. వీరికి కార్పొరేట్ చదువు, ఉన్నతమైన జీవితం తెలియదు. పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించారు. వీరిని యూసుఫ్‌గూడలోని శాస్త్రి సేవా నికేతన్ గ్రంథాలయం అధ్యక్షుడు వి.రామచందర్, వ్యవస్థాపక కార్యదర్శి పి.నరసింహులు, కోశాధికారి ఇక్బాల్ అహ్మద్ ఘనంగా సన్మానించారు. మంగళవారం కృష్ణానగర్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒక్కో విద్యార్థికి రూ.21వేల చొప్పున 15 మందికి నగదు ప్రోత్సాహం అందజేశారు. కార్యక్రమంలో శాస్త్రి సేవా నికేతన్ లైబ్రరీ ప్రతినిధులు విశ్వనాథం, కృష్ణమూర్తి, నారాయణ పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు



షాదీముబారక్ చెక్కును అందజేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

సంక్షేమ పథకాలు పేదలకు శ్రీరామరక్ష

● ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్/ఖైరతాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): పేద వారికి సంక్షేమ పథకాలు శ్రీరామరక్ష అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. వెంకటేశ్వరనగర్‌కాలనీ, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ డివిజన్లకు చెందిన సుమారు 124 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలు పేదలపై ఆర్థిక భారం పడకుండా ఆదుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీతాయాదవ్, మాజీ కార్పొరేటర్లు భారతీనాయక్, ఎస్‌కె.షరీఫ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు, నాయకులు మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి : మేయర్

అర్హులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన 8 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలపై పేదలకు కాంగ్రెస్ కార్యకర్తలు అవగాహన కల్పించాలని మేయర్ సూచించారు.

కేసీఆర్‌కు ఘన స్వాగతం పలకాలి : తలసాని

సికింద్రాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఘన స్వాగతం పలకాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో తుర్కపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ బుధవారం ఉదయం బీఆర్‌కే భవన్‌కు వస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల వరకు నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకుని, కేసీఆర్‌కు ఘన స్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రెడ్డి, గుర్రం పవన్ కుమార్‌గౌడ్, హరికృష్ణ, హన్మంతరావు, శ్రీహరి, సురేష్ గౌడ్, లక్ష్మీపతి, కిశోర్, ఆరీఫ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

గౌలిదొడ్డి కళాశాలను యధావిధిగా కొనసాగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సదానందం

పంజాగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గౌలిదొడ్డిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయం ప్రీమియర్ ప్రతిభా కళాశాలను యధావిధిగా కొనసాగించాలని వివిధ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఎక్కడా లేని నిబంధనలు పెట్టి వారిని వేరే కళాశాలలో చదువుకోవాలని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. అర్థంపర్థం లేని నిర్ణయాలతో విద్యార్థులను గందరగోళంలోకి నెడుతున్న ఎస్సీ గురుకులాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణిని వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని, ఆమె తీసుకున్న అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మూడు రోజుల్లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ధర్నాలు, నిరసనలు చేపడతామని, స్పందన లేకపోతే ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమని వారు తెలిపారు. తెలంగాణ గురుకుల పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం కన్వీనర్ సదానందం, జేఏసీ అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పి.లలితారాణి, విజయ్, ఎర్రోల పోచయ్య, బానోతు రాంబాబు నాయక్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పి.డాని విరాట్, అరవింద్ తదితరులు మాట్లాడారు. విద్యార్థులు ఏ కళాశాలలో అడ్మిషన్ పొందారో అదే కళాశాలలో చదివే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

పంజాగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ సైనిక్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్నా గత, ప్రస్తుత ప్రభుత్వం సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయలేకపోవడంతో రాష్ట్ర విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అసోసియేషన్ అధ్యక్షుడు రాము సాగర్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అయిలయ్య, నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణారెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ విద్యార్థులు గత సంవత్సరం వరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని విద్యార్థులకు స్థానిక కోటా కింద సైనిక్ పాఠశాలలో 67 శాతం అడ్మిషన్లు ఉండేవని తెలిపారు. ఈ సంవత్సరం నుంచి తెలంగాణ విద్యార్థులు నాన్ లోకల్ కిందికి రావడంతో మిగతా 33 శాతం కోటాలో ఇతర రాష్ట్రాల వారితో పోటీ పడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఫోర్త్ సిటీలోని విశాలమైన స్థలంలో రెండు సైనిక్ పాఠశాలలను కేంద్రం మంజూరు చేసి తగిన నిధులు కేటాయించాలని, దీనికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పేరెంట్స్ అసోసియేసన్ ప్రతినిధులు పోచయ్య ముదిరాజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో తెలంగాణ సైనిక్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు

ఎస్‌ఆర్‌నగర్ కమ్యూనిటీహాల్ వేలం సరికాదు

● మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న శేషుకుమారి

అమీర్‌పేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ బోర్డుకు చెందిన ఎస్‌ఆర్‌నగర్ కమ్యూనిటీహాల్ స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు బహిరంగ వేలానికి సిద్ధం కావడం సరికాదని మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు. కాలనీవాసులతో కలిసి ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్థలాన్ని బహిరంగ వేలం ప్రకటనతో ఆందోళన చెందిన ఎస్‌ఆర్‌నగర్ నివాసితుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మంగళవారం సాయంత్రం మాజీ కార్పొరేటర్ శేషుకుమారిని కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి గత బీఆర్ఎస్ సర్కార్ ఎస్‌ఆర్‌నగర్ కమ్యూనిటీహాల్ నిర్మాణం చేపడితే, ఆ పనులు పూర్తికాకముందే ఈ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం క్షమించరాని దన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కోశాధికారి పెంటయ్యగుప్తా, నివాసితుల సంఘాలకు చెందిన వివేక్‌నాథ్, డేవిడ్ రాజు, రిచర్డ్, గౌతంరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కిరణ్ కుమార్, నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు హన్మంతరావు, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం తదితరులు పాల్గొన్నారు.

సంఘ సేవకుడికి డాక్టరేట్



డాక్టరేట్ పట్టాతో శ్రీనివాస్‌రెడ్డి

బోరబండ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): 30 ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్రగడ్డకు చెందిన కళ్లెం శ్రీనివాస్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ లభించింది. బెర్లింగ్ టన్ యూనివర్సిటీ యూనివర్సల్ హానరరీ అవార్డు కౌన్సిల్ ద్వారా ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఈ పురస్కారం ప్రదానం చేసింది. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని ఆయన మంగళవారం పేర్కొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు పూజలు

అమీర్‌పేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జాము నుంచే ఆలయంలో వేదపండితులు వేద మంత్రాలతో కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవార్లను యాపిల్ పండ్లు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



యాపిల్ పండ్లతో అలంకృతురాలైన బల్కంపేట ఎల్లమ్మ

బయో సైన్సెస్ ల్యాబ్‌పై చర్యలు తీసుకోవాలి

పంజాగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): జంతువులు, మూగ జీవాలపై దారుణంగా వ్యవహరిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లాలోని ఓ బయో సైన్సెస్ ల్యాబ్‌పైన చర్యలు తీసుకోవాలని, ల్యాబ్ లైసెన్స్ రద్దు చేయాలని పీపుల్ ఫర్ ద ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్(పెటా) ఇండియా సైంటిస్ట్, రీసెర్చ్ పాలసీ అడ్వైజర్ డాక్టర్ అంజనా అగర్వాల్ డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలోని ఓ బయో సైన్సెస్ ల్యాబ్‌లో ఎనిమిది వందల శునకాల కోసం రూపొందించిన స్థలంలో 1,500 శునకాలను ఉంచుతున్నారని ఆరోపించారు. రెండింటిని ఉంచే బోనులో నాలుగు శునకాలను ఉంచుతున్నారని, దీంతో అవి గాయాల బారిన పడుతున్నాయని తెలిపారు. గాయాలను శుభ్రం చేయడం, వైద్యం అందించడంలో జంతు సంరక్షణ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

చైన్‌స్నాచింగ్ చేసిన యువకుడి అరెస్ట్

యూసుఫ్‌గూడ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వెనక నుంచి వచ్చి మెడలోని చైన్లు లాక్కెళ్తున్న యువకుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండకు చెందిన బి.లక్ష్మి కుమార్తెను రాజమండ్రి బస్సు ఎక్కించి, మెట్రోలో వచ్చి అమీర్‌పేటలో దిగింది. అమీర్‌పేట నుంచి యూసుఫ్ గూడ వైపు నడుచుకుంటూ వస్తుంది. వెనక నుంచి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మెడలోని బంగారం గొలుసును లాగే ప్రయత్నం చేశాడు. వెంటనే అప్రమత్తమైన లక్ష్మి గొలుసును పట్టుకొని కేకలు వేసింది. స్థానికులు వచ్చి యువకుడిని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా కోట నీలిమ



కోట నీలిమ

బేగంపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) ఉపాధ్యక్షురాలిగా సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా.కోట నీలిమ నియమితులయ్యారు. దీంతో ఆమె పార్టీ అధిష్టానానికి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

అవయవ దానం.. మరో ఏడుగురికి ప్రాణదానం



రాజు(ఫైల్)

నిమ్స్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలతో మరో ఏడుగురికి ప్రాణదానం చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ హనుమాన్‌పేటకు చెందిన రాలపల్లి రాజు(24) ప్రైవేట్ కంపెనీలో వెల్డింగ్ ఆపరేటర్. ఈనెల 6వ తేదీన బైక్‌పై వెళ్తుండగా హనుమాన్‌పేట వద్ద స్కిడ్ అయింది. రాజు కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈనెల 9న వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. నిమ్స్ జీవన్ దాన్ ప్రతినిధులు అవయవదానంపై రాజు తండ్రి ఆదినారాయణకు అవగాహన కల్పించారు. అవయవ దానానికి ఆయన అంగీకరించారు. రాజు శరీరం నుంచి లివర్, 2 కిడ్నీలు, హార్ట్, లంగ్, 2 కార్నియాస్ సేకరించి ఏడుగురు వ్యక్తులకు అమర్చారు.



బీజేపీ నూతన కమిటీ సభ్యులు

బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ నూతన కార్యవర్గం

బంజారాహిల్స్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ ఎర్రగడ్డ డివిజన్ నూతన కార్యవర్గాన్ని డివిజన్ అధ్యక్షుడు బొట్ల విజయకుమార్ మంగళవారం ప్రకటించారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా కుర్ర శ్రీనివాస్ యాదవ్, యాలకుల రెనారాయి, ఉపాధ్యక్షులుగా మాతృశ్రీ, లాల్ బహదూర్ గుప్తా, ఆదిత్య, కృష్ణ ముదిరాజ్, కార్యదర్శులుగా ఎం.వెంకటేష్, బి.భాగ్యలక్ష్మి, జి.కిరణ్, కె.వసంతలక్ష్మి, కోశాధికారిగా పి. నరసింహారావును ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దర్శనం నాగేశ్వరరావు, ఈదులకంటి రాజేష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



దేవి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యాపారవేత్తలు

27న అందుబాటులోకి 'దేవి'

బంజారాహిల్స్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మహిళా వ్యాపారవేత్తలు, ఆవిష్కర్తలను ఒక వేదిక మీదకు తీసుకువచ్చేందుకు డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్(దేవి)ని ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో మంగళవారం మహిళా వ్యాపారవేత్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవి నిర్వాహకులు వేముల నీలిమ మాట్లాడుతూ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్ ఒక వేదిక మీదకు తీసుకువచ్చి కొత్త ఆవిష్కరణలకు తెర తీయాలనేదే తమ లక్ష్యమన్నారు. జూన్ 27న అధికారికంగా దేవి అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కళ్యాణి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



బడిబాట కార్యక్రమంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు

చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి

బంజారాహిల్స్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): 3 సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్వాడీ పాఠశాలల్లో చేర్పించాలని అంగన్వాడీ ఎర్రగడ్డ సెక్టార్ సూపర్‌వైజర్ శోభారాణి అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ స్కూల్‌లో క్రమశిక్షణతోపాటు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. విద్యతో పాటు పిల్లలకు ఆటలు, పాటలు, క్రీడల్లో కూడా వారు రాణించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రేమ్‌నగర్, బంజారానగర్, ఛత్రపతి శివాజీనగర్ తదితర అంగన్వాడీ స్కూల్ టీచర్లు శకుంతల, రజిత తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ చార్జీల పెంపును నిరసిస్తూ పోస్టర్లు ప్రదర్శిస్తున్న ఏఐడీఎస్ఓ ప్రతినిధులు

విద్యార్థులపై ఆర్టీసీ భారం సరికాదు

ఖైరతాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బస్‌చార్జీల పేరుతో విద్యార్థులపై ఆర్టీసీ ఆర్థిక భారం మోపడం సరైంది కాదని ఆలిండియా డెమోక్రాటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్(ఏఐడీఎస్ఓ) పేర్కొంది. మంగళవారం ఖైరతాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో ఆర్టీసీ బస్‌చార్జీల పెంపునకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. బస్‌పాస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం, దాతలు ముందుకు వస్తే వెంటిలేటర్ల ఉత్పత్తి



ఓపెన్ క్లోజ్ వెంటిలేషన్ సిస్టంను ప్రదర్శిస్తున్న డాక్టర్‌వంశీనాగ్

పంజాగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవలకాలంలో సంభవించిన అగ్నిప్రమాదాల్లో ఊపిరిఆడక పలువురు మృతిచెందిన సంఘటనలు తనను కలిచివేశాయని నగరంలో నివాసం ఉంటున్న వరంగల్‌కు చెందిన వైద్యుడు దాసరి వంశీనాగ్ అన్నారు. ఇంట్లో అగ్నిప్రమాదాల సమయంలో మరణాలను నివారించడానికి ఒక స్టార్టప్ అను అభివృద్ధి చేస్తున్నానని, ప్రభుత్వం, దాతలు చేయూతనందిస్తే తాను అభివృద్ధి చేస్తున్న పరికరాలను, వెంటిలేటర్‌ను తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని ఆయన తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా ఏసీలు వేసిన సందర్భంలోనే విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఎక్కువగా అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.


సనత్‌నగర్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న తలసాని

కేసీఆర్‌కు ఘన స్వాగతం పలకాలి: తలసాని

సికింద్రాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలకాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో తుర్కపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ బుధవారం ఉదయం బీఆర్కే భవన్‌కు వస్తారని, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బీఆర్కే భవన్ వద్దకు చేరుకుని, ఘనంగా స్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని సాయికిరణ్ యాదవ్, ఆత్మెల్లి శ్రీనివాస్ గౌడ్, బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్ గౌడ్, హరికృష్ణ, హన్మంతరావు, శ్రీహరి, సురేష్ గౌడ్, లక్ష్మీపతి, కిషోర్, ఆరిఫ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన

అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌లోని గడ్డమీదబస్తీలో ఉన్న చిన్న కనకదుర్గమ్మ ఆలయాన్ని కూల్చివేసి పెద్ద ఆలయం నిర్మాణ పనులు చేపట్టేందుకు మంగళవారం బస్తీవాసులతో కలిసి శంకుస్థాపన చేశామని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం. సదానంద్, ప్రధాన కార్యదర్శి కేవన్ సుధాకర్‌లు తెలిపారు. ఈ చిన్న గుడి ప్రహరీ కూల్చివేసి పెద్ద ఆలయ నిర్మాణ పనులకు పూజలు చేశామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బస్తీవాసులు అశోక్ కుమార్, నరేష్ కుమార్, సాయినాథ్, చంద్రమోహన్‌లు ఉన్నారు.

బీజేపీ అడ్డగుట్ట ప్రధాన కార్యదర్శి నియామకం


సాయన్న

అడ్డగుట్ట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీలో ఇరవై ఏళ్లుగా తనదైన శైలిలో పేరు సంపాదించిన అడ్డగుట్టకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గంభీరంపేట సాయన్న అడ్డగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, మేకల సారంగపాణి, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు సౌందర్యల రాజ తనపై నమ్మకంతో గుర్తించి అడ్డగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా రెండోసారి పదవి అప్పగించడంపై వారికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కంచి పరమాచార్య జయంతి

చిలకలగూడ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): శ్రీ చంద్రశేఖరేంద్ర ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడుపల్లి, కళాసాగర్, మీనాక్షీ సుందరం హాల్‌లో మంగళవారం కంచి పరమాచార్య చంద్రశేఖరేంద్రస్వామి 131వ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అద్వైత సిద్ధాంతం, సనాతన ధర్మ పరిరక్షణకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసుడు జొన్నలగడ్డ శ్రీరాం బహుళ ప్రచారం పొందిన కర్ణాటక కీర్తనలు రాగ, భావ, యుక్తంగా గానం చేశారు. అకాడమీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కళాకారులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. వ్యాఖ్యాతగా సుబ్బారావు వ్యవహరించారు.

నివాళులు


బోయినపల్లి మార్కెట్ కమిటీ ఏజెంట్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, దివంగత తలసాని శంకర్‌యాదవ్ మొదటి వర్ధంతి సందర్భంగా మంగళవారం మార్కెట్ ఆవరణలో శంకర్ యాదవ్ చిత్ర పటానికి మార్కెట్ చైర్మన్ రాగిరు అనంద్‌కుమార్, వైస్‌చైర్మన్ డి.వి.దేవేందర్, ఇతర సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. - సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి


మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

● ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు


రంజిత్

మారేడుపల్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతున్న యువకుడు అదుపుతప్పి మెట్రో పిల్లర్ ఢీకొని మృతి చెందిన ఘటన మారేడుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనలో మరో ఇద్దరు యువకులు గాయాలు కాగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిజామాబాద్‌కు చెందిన 19 ఏళ్ల వడు రంజిత్ హైదరాబాద్‌లో రెండు సంవత్సరాలుగా ర్యాపిడో వృత్తిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి రంజిత్ తన స్నేహితులతో కలిసి సికింద్రాబాద్ ఆల్వాల్‌లోని భాను అనే స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లారు. అక్కడే అందరూ మద్యం సేవించినట్లు పేర్కొన్నారు. అనంతరం రంజిత్ తన స్నేహితులైన శివరాం, నందీశలను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని విడిచేందుకు మంగళవారం తెల్లవారుజామున బయలుదేరాడు. ఈ క్రమంలోనే ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా అదుపుతప్పి మారేడుపల్లి జలమండలి కార్యాలయం సమీపంలోని మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టడంతో రంజిత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వాహనదారుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు అంబులెన్స్‌లో ముగ్గురిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రంజిత్ తీవ్ర గాయాలపాలవడంతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. శివరాం, నందీశలు స్వల్ప గాయాలతో బయటపడడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వేగంగా, నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాన్ని నడపడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం


మృతదేహం

రాంగోపాల్‌పేట్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన లేక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హుస్సేన్‌సాగర్‌లో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఏఎస్ఐ బాలకిషన్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి సుమారు ఒంటి గంట ప్రాంతంలో లేక్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ సిహెచ్ మోహన్, హోంగార్డు శేఖర్‌తో కలిసి బ్లూకోల్ట్-2 విధులు నిర్వహిస్తుండగా ట్యాంక్‌బండ్‌పై లవ్ హైదరాబాద్ సమీపంలో ఓ వ్యక్తి హుస్సేన్‌సాగర్‌లో దూకడానికి ట్యాంక్‌బండ్‌పై వెళుతున్న కొంతమంది వారికి సమాచారం ఇచ్చారు. వారు సంఘటనా స్థలానికి చేరుకోగా నీళ్లలో ఓ అజ్ఞాత వ్యక్తిని కనుగొని బయటకు తీసుకువచ్చారు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని 108 అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే లేక్ పోలీస్ స్టేషన్‌లో కానీ 8712661887 నంబర్‌పై సంప్రదించాలని ఎస్ఐ బాలకిషన్ విజ్ఞప్తి చేశారు.

చికిత్స కోసం వచ్చిన రోగి అదృశ్యం


లక్ష్మీపతి (ఫైల్)

బౌద్ధనగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి వచ్చిన ఓ రోగి అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా పాలకుండ తండాకు చెందిన డి.లక్ష్మీపతి(63) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో ఈ నెల 5న నగరంలో నివసిస్తున్న కుమార్తె తండ్రిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించింది. 6న ఉదయం అరు గంటలకు బిల్డింగ్‌ని అత్యవసర వార్డు తీసుకువెళ్లగా, కుమార్తె ఆధ్మోట్ పనులు చూసుకుంటుండగా తిరిగి రాగా తండ్రి కనిపించలేదు. ఆస్పత్రి ప్రాంగణంలో వెతికినా ఫలితం లేదు. దీంతో తన తండ్రి కనిపించటం లేదని కుమార్తె ఆర్‌ద్రా సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వర్షాకాలం.. విద్యుత్‌తో భద్రం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోయినపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం వచ్చిందంటే చాలు విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు, రైతులు, నగరాల్లో అయితే అపార్ట్‌మెంట్ల వాచ్‌మెన్‌లు, నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులు, మూగ జీవాల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గాలి వానకు విద్యుత్ స్తంభాలు, తీగలు తెగిపడటం, అలాగే విద్యుత్ తీగలు కిందకు వాలిపోవడంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. వర్షాకాలంలో ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటాయని, ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్‌శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గ్రామాల్లో రైతులు ఇప్పటికే వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బావుల మోటార్లు, స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, అపార్ట్‌మెంట్లలో వాచ్‌మెన్‌గా పని చేసేవారు స్విచ్‌లు వేస్తున్నప్పుడు గానీ, మోటార్ల స్టార్టర్ (ఎంసీబీ)లు ఆన్ అండ్ ఆఫ్ చేసే సమయాల్లో ప్రమాదాలు సంభవిస్తాయి. కాబట్టి వీలైనంత వరకు వర్షం నీరు విద్యుత్ పరికరాల పైన పడకుండా, తడి చేతితో ముట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలని బోయినపల్లి సబ్‌స్టేషన్ డివిజన్ ఇంజినీర్ (డీఈ) గోపాలరావు చెబుతున్నారు. వర్షానికి తడిసిన గోడలను, విద్యుత్ స్తంభాలను పట్టుకోవద్దు. విద్యుత్ సరఫరా, ప్రమాదాల సమయాల్లో టోల్ ఫ్రీ నంబర్ 18004250028, 8712470559, హెల్ప్‌లైన్ 1912 నంబర్, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలుపుతున్నారు. లేదా మీ విద్యుత్ బిల్లుల పైన ఉన్న ఆ ప్రాంత ఏడీఈ నంబర్‌కు సమాచారం అందించాలి.

అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తలు పాటించాలి. స్తంభాలు కూలడం, విద్యుత్ తీగలు తెగిపడటం వంటివి జరిగితే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలి. వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన మోటార్ల వద్ద తడి చేతులతో ముట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలి. ఉరుములు, మెరుపులు వస్తున్న సమయాల్లో గృహోపకరణాలను ఆఫ్‌లో ఉంచడం వంటివి చేయాలి.


- విద్యుత్ శాఖ డీఈ గోపాల్ రావు



ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు	
హెల్ప్ లైన్ నంబర్ (ఎఫ్ఓసీ)	8712470559
డీఈ	8712470325
ఏఈ బోయినపల్లి	8712470385
ఏఈ ఓల్డ్ బోయినపల్లి	8712470386
ఏఈ ఆర్ఆర్ నగర్	8712470384
ఏఈ ఐడీపీఎల్	8712470382
ఏఈ బాలానగర్	8712470383
ఏఈ ఫిరోజ్‌గూడ	8712470387
ఎఫ్ఓసీ (ఫ్యూస్ ఆఫ్ కాల్) బాలానగర్	8712470552
ఎఫ్ఓసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్) బోయినపల్లి	8712470559
ఎఫ్ఓసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్) ఆర్ఆర్ నగర్	8712470557
ఎఫ్ఓసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్) ఐడీపీఎల్	8712470554
ఎఫ్ఓసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్) ఫిరోజ్‌గూడ	8712470561


చెట్ల కొమ్మలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

ప్రభుత్వ టీచర్ల ఇంటింటి ప్రచారం

అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నూతన విద్యా సంవత్సరంలో భాగంగా అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీచర్లు అడ్డగుట్టలో ఇంటింటికి వెళ్లి తమ పిల్లల్ని తమ బడిలో చేర్పించాలని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. మారేడుపల్లి ఎంఈఓ అధికారి మదన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ టీచర్లు ఐదుగురు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ప్రతినిధి ప్రవీణ్ కుమార్‌లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి తమ పిల్లల్ని బడిలో చేర్పించండి, ఫీజు లేదు, ఉచితంగా నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, దుస్తులు ఇస్తామని, కంప్యూటర్ క్లాసులు ఉంటాయని ప్రచారం చేస్తూ అడ్మిషన్ చేయించుకుంటున్నారు.

కార్పొరేట్ స్థాయిలో చదువు

అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల శాతం పెంచేందుకు టీచర్లు ఇంటింటికి వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి ప్రభుత్వ బడికి రావాలని, ఉచితంగా టెక్స్ట్ వరకు అక్కడే చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వ అన్ని సౌకర్యాలు కల్పించిందంటూ ప్రచారం చేస్తున్నారు. మూడు రోజుల నుంచి నిర్వహించిన ప్రచారంలో అడ్డగుట్టలో మంచి స్పందన లభిస్తోంది. డ్రాప్ ఔట్ విద్యార్థులు మరలా బడికి వచ్చేవిధంగా ప్రచారం చేస్తున్నారు.


ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న ప్రభుత్వ పాఠశాల టీచర్లు, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మదన్‌మోహన్ రెడ్డి

- మదన్ మోహన్‌రెడ్డి


గాంధీలో రక్తదానం చేస్తున్న వైద్యులు

గాంధీలో రక్తదానం చేసిన వైద్యులు

అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో అసోసియేషన్ ఆఫ్ సర్జరీ ఇండియా ఆధ్వర్యంలో గాంధీ జనరల్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ రాజారాం ఆధ్వర్యంలో మంగళవారం ఈ విభాగంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో కొంతమంది వైద్యులు రక్తదానం చేశారు. ఈ నెల 9 నుంచి 15 వరకు రక్తదాన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో గాంధీ వైద్యులు జగదీశ్వర్ గౌడ్‌తో పాటు వైద్యులు రాజు, ఆర్ఎంఓ డాక్టర్ రజిని, కళ్యాణ్ చక్రవర్తి, నవీన్, నాజీం, మీనాక్షి, యోగేందర్‌లు పాల్గొన్నారు.

టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా కోట నీలిమ

రాంగోపాల్‌పేట్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కోట నీలిమను టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరఫున గంట సుధీర్ ధన్యవాదాలు తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమను రాంగోపాల్‌పేట్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ గంట సుధీర్ మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

మహిళలకు దళిత రత్న అవార్డు

అడ్డగుట్ట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మన్ననలు పొందిన అడ్డగుట్టకు చెందిన రాములమ్మ, మెట్టుగూడకు చెందిన నంది, భారతీలకు మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మాల మహాసంఘం ఆధ్వర్యంలో దళిత అవార్డులను అందుకున్నారు.


మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

బౌద్ధనగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడుకోవటానికి ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరవెల్లిప్రసాద్‌గౌడ్ అన్నారు. మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రధాని పిలుపుమేరకు బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్కుల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమూదప్పా, పోచయ్యంబదర్, కందాడి నాగేశ్వర్‌రెడ్డి, కనకట్ల హరి, నేతి సత్యనారాయణ, వీఎస్ రాజు, కొమరయ్య, అంబాల రాజేశ్వర్‌రావు, అమరావతి, సుశీల, నాగమణి పాల్గొన్నారు.


అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో చీపురుతో శుభ్రం చేస్తున్న దృశ్యం

రేపు పాఠశాలలు పునః ప్రారంభం

అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గురువారం నుంచి ప్రభుత్వ బడులు ప్రారంభం కానుండటంతో బడులను శుభ్రం చేస్తున్నారు. అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతులు, బెంచీలు, స్కూలును నీళ్లతో శుభ్రం చేస్తున్నారు.

గాంధీలో అభివృద్ధి పనులు ప్రారంభం

అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో పలు అభివృద్ధి పనులను సూపరింటెండెంట్ రాజకుమారి ప్రారంభించారు. దాదాపు ఏడాది నుంచి ఆస్పత్రిలోని శివ ఆంతస్తులో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను బాగు చేసిన అనంతరం మంగళవారం ఐదు వందల మరుగుదొడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో టీజీఎంఎస్ఐడీసీ డిప్యూటీ ఈఈ అనిల్ కుమార్, ఏఈ భీమన్న, జగదీష్‌తో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.


గాంధీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్

రేపు నీటి సరఫరా నిలిపివేత

బౌద్ధనగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పైపులైన్ మరమ్మతుల కారణంగా శ్రీనివాస్‌నగర్ జలమండలి కార్యాలయ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారసిగూడ, సంజీవపురం, పార్శిగుట్ట, ఏఓసీ నగర్, ఎల్ఐసీనగర్, గోల్కొండబస్తీ, పొట్ట్‌గూడ, మధురానగర్‌కాలనీ, మెహెర్‌ద్వీన్ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా ఉండదని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోయినపల్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బోయినపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు మహత్మానగర్, బాపూజీ నగర్, సౌజన్య కాలనీ, సీతారాంపురం, జయనగర్, శ్రీనివాస రెసిడెన్సీ, సువిధన టవర్స్, కెనరా బ్యాంకు ఎన్‌క్లేవ్, పొంతల్లో; అదేవిధంగా మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 6:30 వరకు పంచవటి కాలనీ, ధనలక్ష్మి కాలనీ, కల్లు కాంపౌండ్, ఆశోక్ గార్డెన్, భావన కాలనీ, మాలిని కాలనీ, బాపూజీ నగర్ మెయిన్ రోడ్ నుంచి సెంటర్ పాయింట్ చౌరస్తా ప్రాంతాల్లో చెట్ల తొలగింపు, విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా బోయినపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కాల్ చేయాల్సిన ఫోన్ నంబర్లు 8712470559, లేదా ఏడీఈ 8712470348, 8712470385

డిఫెన్స్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

● సీఈఓ మధుకర్ నాయక్


డిఫెన్స్ స్థలాన్ని పరిశీలించిన బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, డీఈఓ దినేష్ రెడ్డి, ఉన్నతాధికారులు

మారేడుపల్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ డిఫెన్స్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు జరిపితే ఉపేక్షించేది లేదని కంటోన్మెంట్ బోర్డు డిఫెన్స్ అధికారి దినేష్‌రెడ్డి, సీఈఓ మధుకర్ నాయక్‌లు హెచ్చరించారు. మంగళవారం కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలోని పికెట్ బజార్, పిఎచ్‌పురం బస్తీల్లో కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సీఈఓ మధుకర్ నాయక్ మాట్లాడుతూ పికెట్‌లో డిఫెన్స్‌కు సంబంధించి దాదాపు మూడు ఎకరాల స్థలం ఉందని ఇలాంటి స్థలంలో ప్రజలకు ఉపయోగపడేలా పార్కును ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తున్న నేపథ్యంలో స్థలాన్ని పరిశీలించినట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ శానిటేషన్ సూపరింటెండెంట్ దేవేందర్, ఇంజినీర్ దినేష్, సామాజిక కార్యకర్త జెట్టి ఉమేశ్వరావు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


పన్నుల వసూలుకు ప్రత్యేక శిబిరాలు

సికింద్రాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): అటు ఆస్తిపన్ను, ఇటు నల్లా బిల్లుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగం నిర్ణయించింది. దీనిలో భాగంగా బోర్డు పరిధిలోని ఆయా వార్డుల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి, బిల్లులు వసూలు చేసేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. ఆయా వార్డుల్లోని కాలనీలకు కంటోన్మెంట్ బోర్డు పన్ను విభాగం, మంచినీటి విభాగం అధికారులు శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆయా పన్నులు చెల్లించాల్సిన ఆవశ్యకతను వివరిస్తారు. నేటి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు 7వ వార్డులోని తిరుమలగిరి టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాలులో, 12న ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు 7వార్డులోని తిరుమలగిరిలోని మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాలులో, 13న ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు 7వ వార్డులోని ఆశా ఆఫీసర్స్ కాలనీ కమ్యూనిటీ హాలులో, 15న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 1వ వార్డులోని బోయినపల్లి వసంవిహార్ కాలనీ పార్కులో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు అధికారులు సూచించారు.

రోడ్డు భద్రతపై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన

మారేడుపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ బాధ్యతాయుతంగా మెలగాలని అదనపు డిప్యూటీ కమిషనర్ నివేదిత గోపాలరెడ్డి కోరారు. కమిషనర్ సీవీ ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్, వారి సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం జేబీఎస్ ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రతిరోజూ సుమారు 54 లక్షలమంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తుంది కాబట్టి నిర్లక్ష్య డ్రైవింగ్ ఎప్పుడూ పనికిరాదని అన్నారు. కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బాస్కర్, టీటీఐ బేగంపేట సీఐ నాగుల అశోక్, అధికారులు ఎస్‌సు చరిత, ఆచార్య, కళ్యాణ్, జీవన్ పవిత్ర, సుదీర్, టీటీఐ సిబ్బంది ఆయాన్, కృష్ణ సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడి నియామకం


గోలి జనార్దన్‌ను సత్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

బౌద్ధనగర్, జూన్10(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వారాసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా వారాసిగూడకు చెందిన గోలి జనార్దన్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మంగళవారం వారాసిగూడ సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడితో పాటు కార్యవర్గాన్ని నియమించారు. ప్రత్యేక సలహాదారు బొమ్మ నరేంద్ర, సలహాదారుడు దాసి లక్ష్మీనారాయణ, కడియాల బలరాం, దాసు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా అల్లి గోవింద్, కోశాధికారిగా బొమ్మ శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి రాజు, యూత్ అధ్యక్షుడిగా పెండం సంతోష్ కార్యదర్శిగా గోలి శివ, మహిళా అధ్యక్షురాలిగా కూరపాటి సుమలత, ప్రధాన కార్యదర్శిగా సి.సుజాత, కోశాధికారిగా బిగితలతో పాటు తదితరులను నియమించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పద్మశాలి కులస్థుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.